# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 06.07. 2025 | 24 క్యారెట్లు 1,00.00 | కిలో వెండి 1,19,000 | 25 °C | సంపుటి:3 | సంచిక:188

www.vishalabharati.com


చిరంజీవి వేల కుటుంబాలను ముంచేశాడు :

## ఎమ్మెల్సీ కవిత



2లో



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి

## తొలి లేఖాస్త్రం

- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్‌రామచందర్‌రావు పదవీ బాధ్యతలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓపెన్ లెటర్
- ఎన్నికల హామీల అమలుకు ఇంకా ఎన్ని రోజులు కావాలి
- ఇప్పటికే ఆరు వందల రోజులు పూర్తి అయ్యాయి
- మీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్‌రామచందర్ రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడిమాతో మాట్లాడారు. పార్టీలో విబేధాలపై మాట్లాడారు. తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓపెన్ లెటర్ రాశారు. ఎన్నికల హామీల అమలుకు ఇంకా ఎన్ని రోజులు కావాలని నిలదీశారు. ఇప్పటికే ఆరు వందల రోజులు పూర్తి అయ్యాయని హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.

చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత తెలంగాణ బీజేపీ అధ్యక్షునిగా రామచందర్‌రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయనతోపాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితోపాటు ఇతర సీనియర్ నేతలు ఉన్నారు. పార్టీలో ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. అంతా ఒకటేనని చెప్పుకొచ్చారు. కష్టపడే వాళ్లకు గుర్తింపు ఉంటుదని చెప్పడానికి తనకు వచ్చిన పదవే ఎగ్జాంపుల్ అన్నారు.

పార్టీకి రాజీనామా చేస్తున్న వారిపై స్పందించిన రామచందర్‌రావు... బీజేపీ విధానాలు నిర్ణయాలు నచ్చనివారు వెళ్లిపోవడం వల్ల జరిగే నష్టమేమీ లేదని అన్నారు. పార్టీలో పార్టీ పటిష్టానికి పనిచేసే వాళ్లకు కచ్చితంగా గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. బీజేపీలో ఎలాంటి విభేదాలు లేవని అంతా కలిసికట్టుగానే ఉన్నామని తెలిపారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక ప్రత్యర్థులపై నెపాన్ని నెట్టేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు రామచందర్‌రావు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు తమ పార్టీ ఎమ్మెల్యేలు మద్దతు

మిగతా 2 లో



## సవాల్ పాలిటిక్స్..!

రాష్ట్ర రాజకీయాల్లో నీరు నిప్పులు కురిపిస్తోంది

- నీటి వాటాల ఒప్పందాలు, బనకచర్లపై చర్చలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే సవాల్
- తాజాగా ఎల్బీ స్టేడియంలో జరిగిన సభలోనూ ఇదే సవాల్
- సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కు రావాలని రివర్స్ కౌంటర్ ఇచ్చిన కేటీఆర్
- రేవంత్ రెడ్డి స్థాయికి కేసీఆర్ అక్కర్లేదు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో నీరు నిప్పులు కురిపిస్తోంది. నీటి వాటాల ఒప్పందాలు, బనకచర్లపై చర్చించేందుకు ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు అసెంబ్లీ లో చర్చిద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే సవాల్ విసురుతున్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ రావాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా ఎల్బీ స్టేడియంలో జరిగిన సభలోనూ ఇదే సవాల్ చేశారు. దీనిపై

మిగతా 2 లో

డ్వాక్రా మహిళలకు

## శుభవార్త

- మహిళా సాధికారతకు ప్రభుత్వం నడుం బిగించింది
- జూలై 10 నుంచి వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ
- మహిళా స్వయం సహాయక బృందాలకు ఆర్థికంగా చేయూత
- మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సాహకాలు
- మహిళలను కోటీశ్వరులను చేయాలనే

2లో







ప్లేస్ నువ్వు చెప్పినా సరే నన్ను చెప్పమన్నా సరే:

## కేటీఆర్

- సీఎం రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌కు కేటీఆర్ స్పందించారు
- ఎవరి హయాంలో రైతులకు మేలు జరిగిందో చర్చిద్దాం
- రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా చర్చకు రెడీ
- సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో అయితే మరీ మంచిది
- 8వ తేదీ ఉదయానికి ప్రెస్‌క్లబ్‌లో ఉంటాను

2లో

3లో

మంత్రి సీతక్కపై మావోయిస్టుల

## మరో లేఖ

- మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు లేఖ రాశారంటూ ప్రచారం
- తాజాగా మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
vishalabharathi Telugu Daily
ఆదివారం
06.07. 2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి తొలి లేఖాస్త్రం



(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో రాజీనామా చేయించి బీసీని ఆ ఛైర్‌లో కూర్చోబెడితే తాను రాజీనామాకు సిద్ధమని రామచందర్‌రావు సవాల్ చేశారు.

పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికల హామీలపై నిలదీస్తూ లెట్ రాశారు. బీజేపీని, కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానేసి ఎన్నికల హామీలపై ఫోకస్ చేయాలని హితవుపలికారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎన్నికల హామీలు అమలు చేస్తామని ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇంత వరకు ఆ పని చేయలేదన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీ సంగతేంటని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలను నమ్మి ఓటు వేశారని రామచందర్‌రావు అన్నారు. ఆరు గ్యారంటీలను వందల రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఆరు వందల రోజులైనా అమలు చేయలేదు ఎందుకని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల పేరుతో ఊరూరా ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేదన్నారు. ఫ్రీ బస్ మినహా ఒక్కటంటే ఒక్క హామీ అమలు కాలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామన్నారు రామచందర్‌రావు.

# డ్వాక్రా మహిళలకు శుభవార్త



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో మహిళా సాధికారతకు ప్రభుత్వం నడుం బిగించింది. జూలై 10 నుంచి వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీకి సిద్ధమవుతోంది. మహిళా స్వయం సహాయక బృందాలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోంది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రుణాలను పునరుద్ధరించడమే కాకుండా, మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఈ ప్రయత్నం వెనుక మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఒక గొప్ప సంకల్పం ఉంది.

- మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సాహకాలు
- మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఒక గొప్ప సంకల్పం

తెలంగాణ రాష్ట్రం మహిళా సాధికారతకు ఒక గొప్ప ఆదర్శంగా నిలవాలనే సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శనివారం ప్రజాభవన్‌లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. మహిళా స్వయం సహాయక బృందాలకు టీఎస్ఆర్టీసీ నుంచి అద్దె చెక్కులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, వారిని నిజమైన మహారాణులుగా గౌరవిస్తోందన్నారు. స్వయం సహాయక బృందాలు ఆర్థికంగా లాభాలు ఆర్జించి, వారి కుటుంబాలు స్థిరపడి, ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతోనే ఈ ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తున్నామని వివరించారు.

రాష్ట్ర విభజన తర్వాత దశాబ్ద కాలం పాలించిన గత ప్రభుత్వం (బీఆర్ఎస్) వడ్డీ లేని రుణాలు, మహిళా బృందాలకు ప్రోత్సాహకాలను నిర్లక్ష్యం చేసిందని ఉపముఖ్యమంత్రి విమర్శించారు. అయితే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాలను పునరుద్ధరించి, మహిళా బృందాలను ప్రోత్సహిస్తూ, వారిచే ప్రత్యేక వ్యాపారాలు చేయిస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది మందితో సభలు నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశామని గుర్తుచేసుకున్నారు. మరోసారి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని పేర్కొన్నారు.

వడ్డీ లేని రుణాల ద్వారా లభించిన పెట్టుబడులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏ వ్యాపారాలు చేపట్టాలనే అంశంపై ఈ నెల 7 నుంచి 9 వరకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో మహిళా బృందాలు సమావేశమై చర్చించుకోవాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. మహిళా బృందాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని టీఎస్ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా మొదటి దశలో కోటి రూపాయల అద్దెను నేడు అందించడం ఒక శుభ పరిణామమని ఉపముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో టీఎస్ఆర్టీసీ నుంచి మరింత పెద్ద ఎత్తున ఆదాయం మహిళా బృందాలకు అందుతుందని, త్వరలోనే ఆ వివరాలను వెల్లడిస్తామని హామీ ఇచ్చారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో విద్యుత్ శాఖ మహిళా బృందాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని ఉపముఖ్యమంత్రి వివరించారు. మహిళా బృందాల ద్వారా 1,000 మెగావాట్లకు తగ్గకుండా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతిచోట క్యాంటీన్ల నిర్వహణ, పాఠశాలల మరమ్మతులు, విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను కూడా మహిళా బృందాలకు అప్పగించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. మహిళా బృందాలు ఉత్పత్తి చేసిన వస్తువులను తిరిగి ప్రభుత్వమే కొనుగోలు చేసే ఆలోచనను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ఉపముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. అందులో భాగంగా మొదటి సంవత్సరంలోనే రూ. 21,000 కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళా బృందాలకు అందించామని, ప్రతి ఏటా రూ. 20,000 కోట్లకు తగ్గకుండా వడ్డీ లేని రుణాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 10 నుంచి 16వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజల సమక్షంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు.

కేవలం వడ్డీ లేని రుణాలే కాకుండా, బ్యాంక్ లింకేజ్, లోన్ బీమా, ప్రమాద బీమా వంటి సౌకర్యాలను కూడా స్వయం సహాయక బృందాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. ప్రజా ప్రభుత్వం మనందరిదీ అని, సమాజంలో కుటుంబ వ్యవస్థ ప్రధానమైనదని, ఆ వ్యవస్థను నడిపే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం, ప్రజలు తలెత్తుకుని జీవించే పరిస్థితి ఏర్పడుతుందని భట్టి విక్రమార్క తన ప్రసంగాన్ని ముగించారు. ఇది తెలంగాణలో మహిళా సాధికారతకు ఒక కొత్త శకానికి నాంది పలకనుంది.

# ప్లేస్ నువ్వు చెప్పినా సరే నన్ను చెప్పమన్నా సరే: కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఎవరి హయాంలో రైతులకు మేలు జరిగిందో చర్చించేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా చర్చకు రెడీ అని ప్రకటించారు. అసెంబ్లీలోనైనా చర్చిద్దామని పిలుపునిచ్చారు. ఇంకా కావాలంటే సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో అయితే మరీ మంచిదన్నారు. ఈ ఉదయం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

రైతుల సంక్షేమంపై చర్చించేందుకు రేవంత్ రెడ్డికి 72 గంటల సమయం ఇచ్చారు కేటీఆర్. చేసినవాటిపై ప్రిపేర్ అయ్యేందుకు ఈ టైంలో ఇచ్చినట్టు పేర్కొన్నారు. "8వ తేదీ ఉదయానికి ప్రెస్‌క్లబ్‌లో ఉంటాను. రేవంత్ రెడ్డి ఒక్కడు వస్తారో, మంత్రివర్గాన్ని తీసుకొస్తారో వాళ్ల ఇష్టం. కార్యకర్తలతో వచ్చినా రెడీ. రేవంత్ రెడ్డికి కుర్చీ వేసి పెడతాం. ఆయన కోసం ఎదురు చూస్తాం. అక్కడ కాదు అనుకుంటే రాష్ట్రంలో ఎక్కడైనా నేను చర్చకు సిద్ధమే. అసెంబ్లీలోనా, లేదా కొండారెడ్డి పల్లెలో, చింతమడకలో ఎక్కడైనా సిద్ధంగా ఉన్నాం." అని సవాల్ చేశారు.

ప్లేస్, టైమ్, డేట్ అన్ని సీఎం ఇష్టం.. మేం ఎప్పుడైనా సిద్ధమే అంటున్నారు కేటీఆర్. బేసిన్‌కు, బేసిక్‌కు తేడా తెలియని వ్యక్తి రేవంత్ రెడ్డి అని అలాంటి వ్యక్తి సీఎంగా ఉన్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేవంత్‌కు కేసీఆర్ అవసరం లేదని తాము చాలంటూ చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాటం చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నీళ్ల ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి, ఆయన సన్నిహితులకు నియామకాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

దేశంలో ఎవరూ రైతులకు చేయని విధంగా తెలంగాణలో రైతులకు కేసీఆర్ మేలు చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రపంచస్థాయిలో గుర్తింపు



లభించిందని తెలిపారు. వాటి గురించి తెలంగాణలో ఏ చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని అన్నారు. చేసింది చెప్పుకోలేని రేవంత్ రెడ్డి సభ పెట్టి బూతులు తిడుతూ ఛాలెంజ్‌లు విసురుతున్నారని మండిపడ్డారు. హామీలు అమలు చేయడం లేదని అడిగితే విమర్శలు చేసే రేవంత్ రెడ్డి... బనకచర్లతో గోదావరి తరలించుకుపోతున్నా గట్టిగా అగడం లేదని అన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎరువుల కోసం రైతులు క్యూలో నిల్చుంటున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ఎరువుల పంపిణీ కూడా చేతకావడం లేదని విమర్శించారు.

"తెలంగాణలో రైతు బంధు విప్లవాత్మక స్కీం. రైతు బంధుపై ఆక్స్‌ఫర్డ్‌లో చెబితే ఆశ్చర్యపోయారు. అలాంటిది ఎరువులు కూడా ఇవ్వలేని ముఖ్యమంత్రి మమ్మల్ని విమర్శిస్తారా? ఇందిరమ్మ రాజ్యంలో చెరువులు ఎండిపోతే మేము కళకళలాడేలా చేశాం. చంద్రబాబు రైతులు గొంతు కోస్తున్నా జల దోపిడీని సీఎం రేవంత్ రెడ్డి అడ్డుకోలేకపోతున్నారు. ఫ్లోరైడ్ మహమ్మారిని కేసీఆర్ తరిమికొట్టలేదా? తెలంగాణ ఏర్పాటైన కొత్తలోనే రూ. 30వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రూపురేఖలు మార్చాం" అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.



## చిరంజీవి వేల కుటుంబాలను ముంచేశాడు : ఎమ్మెల్సీ కవిత

- ఎమ్మెల్సీ కవిత చిరంజీవిపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- రాజకీయాల్లో సీరియస్ నెస్ ఉండాలని చెప్పారు
- లిక్కర్ స్కాం కేసులో తన అరెస్టు తర్వాత బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రతిపాదన
- ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం
- వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చిరంజీవిపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఆమె.. రాజకీయాల్లో సీరియస్ నెస్ ఉండాలని చెప్పారు. లిక్కర్ స్కాం కేసులో తన అరెస్టు తర్వాత బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీన ప్రతిపాదన వచ్చిందని అన్నారు. అయితే కార్యకర్తలు అన్యాయం అయిపోతారని తానే ఆ ప్రతిపాదనని అంగీకరించవద్దని కేసీఆర్ గారికి చెప్పినట్లు తెలిపారు. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయటంతో వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆమె వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత వ్యవహారం ప్రస్తుతం తెలంగాణలో హాట్ టాఫిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆమె రాసిన లేఖ లీక్ కావటం, కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ కామెంట్ చేయటం, తెలంగాణ జాగృతిని మళ్లీ యాక్టివ్ చేయటం వంటి పనులు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాఫిక్‌గా మారాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె కీలక విషయాలు వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్లటం, బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ప్రతిపాదన, చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టడం, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో విలీనం వంటి వాటిపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

కేసీఆర్‌పై కోపంతోనే తనను బీజేపీ సర్కార్ జైల్లో పెట్టిందన్నారు. తనను భయటకు తీసుకొచ్చేందుకు ఒకానొక దశలో బీజేపీలో బీఆర్ఎస్ పార్టీని విలీనం చేసందుకు కేసీఆర్ సిద్ధమయ్యారని అన్నారు. అయితే ఆ సమయంలో తానే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. పార్టీనే నమ్ముకొని చాలా మంది కార్యకర్తలు, నాయకులు ఉంటారని వారికి అన్యాయం చేయటం సరికాదని చెప్పినట్లు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి పార్టీ పెట్టి ఆ తర్వాత తీసుకున్న యూటర్న్‌తో కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. రాజకీయాల్లోకి సీరియస్‌నెస్ ఉంటేనే రావాలని.. కమిట్‌మెంట్‌తో పని చేయాలని చెప్పారు.

'కేసీఆర్ గారి మీద ఉన్న కోపంతో నన్ను జైల్లో పెట్టారు. నా వల్లే జైల్లో ఉందని భావించి కేసీఆర్ గారు నన్ను భయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో కలిపేయాలనే ప్రతిపాదన తెచ్చారు. దీంతో మా ఆయన్ను కేసీఆర్ గారి దగ్గరకు పంపాను. లేదు నేను జైల్లోనే ఉంటాను.. నా కోసం మీరు అలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పాను. పార్టీని మెర్జ్ చేయవద్దని మా ఆయనతో చెప్పించాను. నాన్న ఒకరి ముందు తలవంచడం కరెక్ట్ కాదనిపించింది. లక్షలాది మంది కార్యకర్తలు రోడ్డున పడతారు. చిరంజీవి గారు పార్టీ పెట్టి తీసేసినప్పుడు కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. పాలిటిక్స్‌లో అలాంటి గేమ్స్ ఆడొద్దు. సీరియస్‌నెస్ ఉంటేనే పాలిటిక్స్‌లోకి రావాలి. ఎందుకంటే కార్యకర్తలు, నాయకులు చాలా సీరియస్‌గా గ్రామస్థాయిలో నిలబడతారు. అన్నీ ఫేస్ చేస్తూ మనకోసం వాళ్లు నిలబడతారు. పార్టీల కోసం ఆస్తులు, ప్రాణాలు కూడా పొగొట్టుకుంటారు. నేను నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోతే ఓ అబ్బాయి గుండెపోటుతో చనిపోయాడు. పాలిటిక్స్ ఇంత సీరియస్‌గా ఉంటాయి కాబట్టే.. పార్టీని బీజేపీలో కలపాల్సిన పనిలేదు. నేను ఇంకో సంవత్సరం అయినా.. జైల్లోనే ఉంటానని కేసీఆర్ గారికి చెప్పాను.' అని కవిత వెల్లడించారు.

కాగా, చిరంజీవి 2008 ఆగస్టు 26న తిరుపతిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రజారాజ్యం పార్టీని స్థాపించారు. 2009లో జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ పోటీ చేసింది. 294 స్థానాలకు గాను 18 స్థానాలను గెలుచుకుని, మొత్తం ఓట్లలో దాదాపు 17 శాతం వాటాను దక్కించుకుంది. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమం, మారిన రాజకీయ పరిణామాలతో ప్రజారాజ్యం పార్టీ స్థాపించిన దాదాపు 30 నెలల తర్వాత అంటే 2011 ఫిబ్రవరి 6న పార్టీని భారత జాతీయ కాంగ్రెస్‌లో విలీనం చేస్తున్నట్లు చిరంజీవి ప్రకటించారు. ఆ తర్వాత కాంగ్రెస్ ఆయన్ను రాజ్యసభకు పంపి కేంద్రమంత్రిని చేసింది. 2014 నుంచి చిరంజీవి రాజకీయాలకు దూరంగా ఉంటా సెకండ్ ఇన్నింగ్స్‌లో మళ్లీ సినిమాలు తీస్తున్నారు.

## సవాల్ పాలిటిక్స్..!

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ స్పందించారు. 72 గంటల సమయం ఇస్తున్నాం ప్రిపేర్ అయి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు రావాలని రివర్స్ కౌంటర్ వేశారు. రేవంత్ రెడ్డి స్థాయికి కేసీఆర్ అక్కర్లేదని.. తాము చాలని కేటీఆర్ అన్నారు. కేటీఆర్ కౌంటర్ పై కాంగ్రెస్ నేతలు మండి పడుతున్నారు. అసెంబ్లీకి రమ్మంటే.. ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెడతామని అనడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కేటీఆర్ కు అర్థం కానట్లుందని మంత్రి సీతక్క అన్నారు. విదేశాల్లో ఉన్న కేటీఆర్ తాను తెలంగాణకు వచ్చినట్లు చెప్పేందుకే మీడియా సమావేశం పెట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చిద్దాం రా అంటే.. కేటీఆర్ ప్రెస్‌క్లబ్‌కు రమ్మనడం ఏంటి? ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకుంది ప్రెస్‌క్లబ్‌లో చర్చించడానికి కాదన్నారు. బీఆర్ఎస్ డెడ్ అయిన పార్టీ.. డెడ్‌లైన్ పెట్టడం విడ్డూంగా ఉంది. కేటీఆర్.. నీ సొంత చెల్లే నిన్ను నాయకుడిగా గుర్తించడం లేదంటూ సీతక్క ఎద్దేవా చేశారు. పొన్నం ప్రభాకర్‌తో పాటు ఇతర నేతలు కూడా ఇవే సవాళ్లు చేశారు. మరో వైపు కేసీఆర్ రెండు రోజుల్లో ప్రెస్ మీట్ పెట్టే అవకాశాల ఉన్నాయని బీఆర్ఎస్ వర్గాలంటున్నాయి. కాళేశ్వరం , బనకచర్ల వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలపై కేసీఆర్ ప్రెస్మీట్ పెడతారని అంటున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేన్‌తో కేసీఆర్ చేసుకున్న ఒప్పందాల పత్రాలు, కాంగ్రెస్ పార్టీ చేసిన, చేస్తున్న అన్యాయాలను వివరించే పత్రాలను వెలుగులోకి తెస్తారని అంటున్నారు. అయితే ఎప్పుడు అనేది మాత్రం చెప్పడం లేదు. రెండు రోజుల్లో ఉండవచ్చని అంటున్నారు. రేవంత్ రెడ్డికి కేటీఆర్ పెట్టిన 72 గంటల ప్రెస్మీట్ టార్గెట్ అయిపోయిన తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టే అవకాశాలు ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. అయితే ఇలాంటి చర్చలకు అసెంబ్లీ కరెక్ట్ గా ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. బీఆర్ఎస్ ముందుకు వస్తే..అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని రేవంత్ పదే పదే సవాల్ చేస్తున్నారు. అలాంటి సమయంలో విడిగా ప్రెస్ మీట్ పెడితే ప్రయోజనం ఉంటుందా అని కాంగ్రెస్ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. అసెంబ్లీలో పోటాపోటీగా జరిగే సమావేశాలు, చర్చల్లో ది నిజమో.. ఏది అబద్ధమో బయటపడుతుంది. అసెంబ్లీలో ఒక వేళ బీఆర్ఎస్ నేతలు తగిన సమయం ఇవ్వకపోతే ఆ విషయాన్ని ప్రజలు చూస్తారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పార్టీ.. ప్రెస్ మీట్లకు.. ప్రెస్ క్లబ్ చర్చలకు సవాల్ చేస్తుందన్నది కాంగ్రెస్ వర్గాల ప్రశ్న. ఈ సవాళ్ల రాజకీయం ఎన్ని రోజులు ఉంటుందో కానీ తెలంగాణ పాలిటిక్స్ మాత్రం హాట్ హాట్ గా ఉంటున్నాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
06.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



రైళ్లలో ప్రయాణించేటపుడు జాగ్రత్త.. ఇలా కూడా దొంగతనాలు జరుగుతాయి..

రైలు ప్రయాణ సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఒకసారి ఏదైనా పోగొట్టుకుంటే దానిని తిరిగి పొందడం కష్టం. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో చూస్తే ఇలా కూడా దొంగతనాలు జరుగుతాయా అని ఆశ్చర్యపోవడం ఖాయం.

రైళ్లలో ప్రయాణించేటపుడు జాగ్రత్త.. ఇలా కూడా దొంగతనాలు జరుగుతాయి..

ప్రయాణ సమయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలి. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా దొంగలు తమ చేతివాటం ప్రదర్శిస్తారు. ఇటీవలి కాలంలో డబ్బులను చోరీ చేసే అవకాశం దొరకడం లేదు. దీంతో చాలా మంది మొబైల్ ఫోన్లను టార్గెట్ చేస్తున్నారు. ముఖ్యంగా రైలు ప్రయాణ సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఒకసారి ఏదైనా పోగొట్టుకుంటే దానిని తిరిగి పొందడం కష్టం. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో చూస్తే ఇలా కూడా దొంగతనాలు జరుగుతాయా అని ఆశ్చర్యపోవడం ఖాయం.





# మానుకోట.. ఎర్రకోటగా మారాలి!

## ఎర్రజెండా ఎగురే వరకు పోరాటం కొనసాగుతుంది

**కురవి, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా కురవిలో సీపీఐ జిల్లా మహా బహిరంగ సభ ఘనంగా జరిగింది. వందలాది కార్యకర్తలు ఊరేగింపుగా పాల్గొని ఎర్రజెండాలతో గ్రామమంతా నడిచారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ౹ కమ్యూనిస్టు పార్టీ పుట్టింది మనిషి కోసం, దోపిడీకి వ్యతిరేకంగా అంటూ ప్రజల మనసుల్లో కమ్యూనిజాన్ని బలపరిచారు. మావోయిస్టులు, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) అన్నీ మనవే అని స్పష్టం చేశారు. అడవిని దోచుకునేందుకు మావోయిస్టులను చంపుతున్నారు అని మండిపడ్డారు. "ఎర్రజెండా ఎగరడమే లక్ష్యం. భూస్వాముల్ని ప్రశ్నిస్తాం. అధికారం ముఖ్యం కాదు ౹ ప్రజల హక్కులకే మేము" అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షల మందితో పార్టీ 100వ వార్షికోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు నల్లు సుధాకర్ రెడ్డి, తక్కలపల్లి శ్రీనివాస్, అజయ్ సారథి, తమ్మెర విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ బరిలో బొంతు రాంమోహన్?

**శేరిలింగంపల్లి - విశాల భారతి:**



త్వరలో జరుగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున మాజీ మేయర్,పీసీసీ ఉపాధ్యక్షుడు బొంతు రాంమోహన్ పేరు అన్యూహంగా ప్రచారంలోకి వచ్చింది. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానానికి ఖాళీ ఏర్పడటంతో ఉప ఎన్నిక అనివార్యం అయింది. గతంలో గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గా పనిచేయటంతో అందరితో సత్సంబంధాలు ఉండటం,ప్రజలకు కూడా పేరు సుపరిచితం కావటంతో కాంగ్రెస్ అధిష్టానం మాజీ మేయర్ వైపు దృష్టి సారించినట్లు తెలుస్తుంది. గతంలో మేయర్ గా పనిచేసినప్పటి నుండి ఇదే నియోజకవర్గ పరిధిలో నివాసం ఉండటం కూడా కలిసి వస్తుంది. తాజాగా శనివారం నాడు తన జన్మదినాన్ని సైతం నియోజకవర్గ పరిధిలో నిర్వహించడంతో ఈ ప్రచారానికి బలం చేకూరుస్తుంది. గతంలో పోటీ చేసిన మాజీ భారత క్రికెట్ క్యాప్టెన్ అజారుద్దీన్ విషయంలో ఈ నియోజకవర్గములో బలంగా ఉన్న ఓ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుండటం కూడా రామ్మోహన్ అభ్యర్థిత్వంపై పార్టీ దృష్టి పెట్టినట్లు ప్రచారంలో ఉంది. ఏది ఏమైనా బీసీ సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చి కాంగ్రెస్ మరో మారు తమ పార్టీకి బీసీ ల పట్ల ఉన్న ప్రేమను చాటడానికి ఒక అవకాశంగా ఉపయోగించవచ్చని పావులు కదుపుతున్నట్లు,దాంతో స్థానిక ఎన్నికల్లో కూడా ప్రభావితం చేయవచ్చని భావిస్తుందని సమాచారం. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేతగా రాజకీయ రంగ ప్రవేశం చేసి చర్లపల్లి నుండి కార్పొరేటర్ గా గెలిచి అన్యూహంగా మేయర్ పదవి వరించటం,ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరి పీసీసీ లో కీలక బాధ్యతలు ఇవ్వటంతో ఎమ్మెల్యే టికెట్ రేసులో బొంతు కీలకంగా మరనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# సారాయి తయారీ.. యువకుడికి అరెస్ట్

**కురవి, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలంలోని గుజిలి తండాకు చెందిన జాటోత్ రవి అనే యువకుడు గత కొన్ని రోజులుగా తన నివాసంలో చట్టానికి విరుద్ధంగా సారాయి తయారీ చేయడంతో పాటు మహబూబాబాద్ పట్టణానికి తరలించి గుప్తంగా విక్రయిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు దాడికి దిగారు. నిన్న సాయంత్రం కురవి మండలంలోని పెద్ద చెరువు ప్రాంతంలో నిర్వహించిన తనిఖీల్లో అతను ద్విచక్ర వాహనంపై సారాయి రవాణా చేస్తుండగా పోలీసులు అడ్డగించారు. ఈ దాడిని మహబూబాబాద్ పోలీసు స్థావర అధికారి సీఐ జి. చిరంజీవి ఆదేశాల మేరకు మద్య నియంత్రణ శాఖ ఉపపరిశోధకుడు అశోక్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ షాలేం రాజ్ నిర్వహించారు. తనిఖీలో ఆరు లీటర్ల సారాయి స్వాధీనం చేసుకున్నారు. అలాగే సారాయి రవాణాకు ఉపయోగించిన టీ.వి.యస్. ఎన్‌టార్క్ ద్విచక్ర వాహనంను కూడా స్వాధీనం చేసుకున్నారు. సమాచారం మేరకు జాటోత్ రవి ఇదివరకూ కూడా అనేకసార్లు ఈ మాదిరిగానే సారాయి తయారీ, విక్రయాల్లో పాల్గొన్నాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మహబూబాబాద్ అదనపు న్యాయ ప్రథమ తరగతి న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. న్యాయమూర్తి పద్నాలుగు రోజుల న్యాయహిరాసత్ విధించగా, ఆయనను మహబూబాబాద్ జిల్లా కేంద్ర కారాగారానికి తరలించారు. అటు గ్రామస్తులు, యువత ఈ తరహా అక్రమ సారాయి వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరుతున్నారు. యువత సారాయి బానిసలుగా మారకుండా మేల్కొలిపే కార్యక్రమాలు గ్రామ స్థాయిలో చేపట్టాల్సిన అవసరం ఉందని పెద్దలు అభిప్రాయపడ్డారు.



# అభివృద్ధి నిరంతర ప్రక్రియ

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, విశాల భారతి :**
అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, మణికొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో శనివారం కమిషనర్ ప్రదీప్ కుమార్ అధ్యక్షతన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివిధ వార్డులలో మొత్తం రూ.7, 52 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. 42 లక్షలతో 18వ వార్డు లోని శివ నగర్ కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించారు. ఆల్కాపూర్ పార్క్ -1 లో జరుగుతున్న వాల్ పెయింటింగ్స్ అభివృద్ధి పనులను పరిశీలించారు. 75 లక్షల నిధులతో 7వ వార్డు లోని స్పెక్ట్రం విల్లాస్ వద్ద ఏర్పాటు చేసిన బాక్స్ కల్వర్టు ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. వెంకటేశ్వర కాలనీలో 50 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకి శంకుస్థాపన చేశారు. 50 లక్షల నిధులతో 6 వ వార్డు లోని అలిజాపూర్ రోడ్డు లో సెంట్రల్ మీడియాన్ని ప్రారంభించారు. అదేవిధంగా 60లక్షల తో 17 వ వార్డు లోని తిరుమల హిల్స్ పార్క్ ని ప్రారంభించారు. రూ.1.25 కోట్లతో 14 వ వార్డులోని శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మేనేజర్ శ్రీధర్,డిఈ శివ సాయి, ఏఈఈ సంజయ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి సీతక్కపై మావోయిస్టుల మరో లేఖ

- మంత్రి సీతక్కపై ఆ ప్రకటన తాము చేయలేదని మావోయిస్టు పార్టీ స్పష్టం చేసింది
- పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ స్పష్టం చేశారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఇటీవల మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు లేఖ రాశారంటూ ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ లేఖ విజయంలో తాజాగా మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన చేసింది. మంత్రి సీతక్కపై ఆ ప్రకటన తాము చేయలేదని మావోయిస్టు పార్టీ స్పష్టం చేసింది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమటీ పేరిట జూన్ 26న మంత్రి సీతక్కపై వచ్చిన ప్రకటనకు మావోయిస్టు పార్టీ ఎటువంటి సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ స్పష్టం చేశారు. ఈ మేరకు జగన్ నేడు పత్రికా ప్రకటనను విడుదల చేశారు.

కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం మావోయిస్టులపై కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని.. ఎన్‌కౌంటర్లు ఆపాలని కేంద్ర సర్కారును డిమాండ్ చేస్తోందని లేఖలో వెల్లడించారు. అణచివేతల ద్వారా మావోయిస్టు పార్టీని నిర్మూలించడం సరైంది కాదని కాంగ్రెస్ సర్కారు ప్రకటించిన సంగతి ప్రజలకు తెలిసిందేనని లేఖలో తెలిపారు. తెలంగాణలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు లేకపోయినా పార్టీకి సహకారం అందించే ప్రజల పట్ల కఠినంగా వ్యవరిస్తామని చెబుతోందని లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీకి చెందిన వారు వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అమాయక ఆదివాసీ ప్రజలను పోలీస్ స్టేషన్లకు పిలిచి బెదిరింపులకు గురి చేస్తున్నారని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇటీవల దినపత్రికలు, సోషల్ మీడియాలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ లొంగపోతున్నట్లు జరుగుతున్నట్లు ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ ఖండించింది. దామోదర్ లొంగిపోయేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు మీడియా చేసిన ఈ ప్రకటనలో ఎలాంటి నిజం లేదని జగన్ తన లేఖలో వెల్లడించారు. పోలీసులే ఇలాంటి ఉద్దేశపూర్వక దుష్ప్రచారం చేస్తున్నట్లు.. గతంలో కూడా అనేక సార్లు దామోదర్ ఎన్‌కౌంటర్లలో మరణించినట్లు, లొంగిపోయినట్లు ప్రచారం చేశారని వెల్లడించారు.

# చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావడం అభినందనీయం




## ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

**ఎల్బీనగర్, విశాలభారతి:**
ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)12వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అద్యక్షులు పబ్బ మల్లేశం గుప్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేసిన రక్తదాతలు అన్నదాతలతో సమానమేనమేనని అన్నారు.

ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది. తల సేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఐవీఎఫ్ నిరంతరాయంగా రక్తదాన శిబిరాలను డాక్టర్ బాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, ఐవిఎఫ్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కట్ట రవికుమార్, పబ్బ మల్లేష్ గుప్త,దారా లక్ష్మణ్ గుప్త,కే ఎస్ సంపత్ కుమార్ గుప్త,జయకృష్ణ గుప్త,బడంపేట్ వెంకటేష్ గుప్త,వనమా శ్రీనివాస్ గుప్త,పబ్బ శ్రీనివాస్ గుప్త,ఐత భాస్కర్ గుప్త,చిన్నం సత్యనారాయణ గుప్త,కోటేశ్వర రావు,పృధ్వీ గుప్త,కే వి గుప్త. జయకిశోర్ గుప్త, నటరాజు గుప్త, గాయత్రీ లలితలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
06. 07. 2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## నూతన జెన్కో డైరెక్టర్‌ని కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



**కూకట్ పల్లి, విశాలభారతి:** తెలంగాణా రాష్ట్ర జెన్కో డైరెక్టర్ గా పదవి భాద్యతలు చేపట్టిన పిల్లి బాలరాజ్ ని ఖైరతాబాద్ లో ఉన్న జెన్కో కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పూల భోకే తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ దళిత నాయకులు ఆర్.పి.ఐ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ పద్మారావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, రాష్ట్ర కార్యదర్శులు ప్రభుదాస్, అప్పలరాజు, పుణ్య భాను ప్రకాష్, రాందేవ్, మోహనకృష్ణ,జోసెఫ్ కర్క మహేష్‌లు పాల్గొన్నారు.




# లక్ష్యసాధనకు దృఢమైన కార్యదీక్షతో పని చేయండి

- ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్
- ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ మొలగరం,
- గౌరవ అతిథిగా శ్రీమతి బాలలత ప్రముఖ సివిల్స్ శిక్షణ నిపుణురాలు
- తెలుగు చిత్ర దర్శకులు శ్రీ ఆర్ నారాయణ మూర్తి,

**హైదరాబాద్, విశాలభారతి:** విద్యార్థులు లక్ష్యం పట్ల స్పష్టతతో, దృఢమైన కార్యదీక్షతతో, నిరంతరం ప్రణాళిక బద్ధంగా అధ్యయనం చేయడం ద్వారా లక్ష్యం సాధించవచ్చునని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ నేడు సివిల్ సర్వీస్ అకాడమీలో పోటీ పరీక్షల ఉచిత శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నిజాయితీగా కష్టపడి తమ లక్ష్యసాధన కోసం నిరంతరం పనిచేయాలని పలికారు.

ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా ప్రముఖ చిత్ర దర్శకులు తెలుగు నటులు ఆర్ నారాయణ మూర్తి హాజరై విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ప్రముఖ సివిల్ శిక్షణ నిపుణురాలు ఎం బాలలత హాజరై ప్రసంగిస్తూ విద్యార్థులు తమ ప్రిపరేషన్ ను ప్రారంభించే ముందుగా సిలబస్ ను, గత ప్రశ్నాపత్రాలను అధ్యయనం చేయాలన్నారు. ఏ ఏ అంశాలపై ప్రశ్నలు వచ్చే అవకాశం ఉన్నదో, ముందుగానే ఒక అవగాహనను పెంచుకోవాలని పేర్కొన్నారు. క్లిష్టమైన ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ దశలను దాటాలంటే వివిధ అంశాలపై స్పష్టమైన అవగాహన ఏర్పరుచుకోవాలని కోరారు. పోటీ పరీక్షలలో ఉండే వివిధ సబ్జెక్ట్స్ కు తగిన విధంగా టైం టేబుల్ ను తయారుచేసుకొని, తమ సొంత నోట్స్ను రాసుకోవాలని కోరారు. ప్రామాణికమైన పుస్తకాలతో పాటు, ఎన్సీఈఆర్టీ పాఠశాల పుస్తకాలను, నిరంతరం ప్రతిరోజు వార్తాపత్రికలను అధ్యయనం చేయాలన్నారు. వివిధ వర్తమాన జాతీయ అంతర్జాతీయ అంశాల పట్ల పరిశీలనాత్మకమైన అధ్యయనం చేయాలని పేర్కొన్నారు.



# వ్యక్తి అర్ధానగ్న ప్రదర్శన

- రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు ఎమ్మార్వో ఆఫీసు ముందు బట్టలు విప్పి నిరసన తెలిపిన గిరిధర్ రెడ్డి
- అదుపులోకి తీసుకున్న పోలీసులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** ఓ వ్యక్తి అబ్దుల్లాపూర్ మెట్ కార్యాలయం ముందు అర్ధ నగ్న ప్రదర్శన చేశాడు, వివరాల్లోకి వెళితే.. సైదాబాద్ లో నివాసముంటున్న గిరిధర్ రెడ్డి తన వ్యవసాయం భూమి విషయంలో కోర్టు నుంచి ఉత్తర్వులు ఉన్న తనకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని శుక్రవారం సాయంత్రం అబ్దుల్లాపూర్మెట్ తాసిల్దార్ కార్యాలయం ముందు అర్ధానగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశాడు,కాగా రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ అమయ్ కుమార్ తన వ్యవసాయ భూమిని అక్రమంగా ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించారని తనకు ఎలాంటి నోటీసులు లేకుండా అప్పటి రెవిన్యూ అధికారులు మరొకరికి బదిలీ చేశారని ఆరోపణ చేశాడు, అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని తట్టి అన్నారం గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 109,110 లో ఉన్న 6 ఎకరాల భూమి ఉందని, కొన్ని సంవత్సరాల నుండి ఎదురుచూసిన తనకు న్యాయం జరగడం లేదని, అబ్దుల్లాపూర్మెట్ తాసిల్దార్ కార్యాలయం ముందు అర్ధనగ్న ప్రదర్శనతో తన ఆవేదన వ్యక్తం చేశాడు,కాగా పోలీసులకు అందిన సమాచారం మేరకు పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని ఇలా అర్ధనగ్న ప్రదర్శన చేయడం మంచిది కాదని తనకు న్యాయం చేకూరేలా తమ వంతు సహాయం చేకూరుస్తామని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.





# అభివృద్ధి నిరంతర ప్రక్రియ

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:** అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, మణికొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో శనివారం కమిషనర్ ప్రదీప్ కుమార్ అధ్యక్షతన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివిధ వార్డులలో మొత్తం రూ.7, 52 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. 42 లక్షలతో 18వ వార్డు లోని శివ నగర్ కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించారు. ఆల్కపూర్ పార్క్ -1 లో జరుగుతున్న వాల్ పెయింటింగ్స్ అభివృద్ధి పనులను పరిశీలించారు. 75 లక్షల నిధులతో 7వ వార్డు లోని స్పెక్ట్రం విల్లాస్ వద్ద ఏర్పాటు చేసిన బాక్స్ కల్వర్టు ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. వెంకటేశ్వర కాలనీలో 50 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకి శంకుస్థాపన చేశారు. 50 లక్షల నిధులతో 6 వ వార్డు లోని అలిజాపూర్ రోడ్డు లో సెంట్రల్ మీడియాన్ని ప్రారంభించారు. అదేవిధంగా 60లక్షల తో 17 వ వార్డు లోని తిరుమల హిల్స్ పార్క్ ని ప్రారంభించారు. రూ.1.25 కోట్లతో 14 వ వార్డులోని శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మేనేజర్ శ్రీధర్,డిఈ శివ సాయి, ఏఈఈ సంజయ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజ్ పైప్ లైన్ పనులను ప్రారంభించిన

# కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం ఉదయం వస్పరి కాలనీ వాసులతో కలిసి నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా గత నాలుగున్నర సంవత్సరాలుగా హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో కూడా ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బల్ రెడ్డి, నర్సింహా, శ్రీనివాస్, జంగయ్య, రాములు, అంకమ్మ రావు తోపాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల వద్ద కమిషన్ వసూలు చేస్తే

# చర్యలు తప్పవు

- రైతు సంక్షేమమే మాకు ముఖ్యం
- చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ లో శనివారం ఉదయం నిర్వహించిన కమిషన్ ఏజెంట్స్ సమావేశంలో పాల్గొన్న గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఈ సమావేశానికి మార్కెటింగ్ డిపార్ట్మెంట్ నుండి ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పి.ప్రసాద్ రావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇతరుల లైసెన్స్ పేరుతో నడుస్తున్న బినామీ ఏజెంట్లపై చర్యలు,కమిషన్ ఏజంట్లు తీసుకోవాల్సిన బాధ్యతలపై చర్చించడం జరిగింది. మార్కెట్ బయట రైతుల ముసుగులో నడుస్తున్న దళారి వ్యవస్థ పై కూడ చర్యలు చేపట్టాలని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్,వైస్ చైర్మన్ సిహెచ్, భాస్కర చారి, సభ్యులు, మచ్చేందర్ రెడ్డి, లక్ష్మి, గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, ఇబ్రహీం, జైపాల్ రెడ్డి,బండి మధుసూదన్ రావు,నవరాజ్,రఘుపతి రెడ్డి తో పాటు మార్కెట్ కార్యదర్శి ఎండి వహీద్,రాఘవేంద్ర తో పాటు కమిషన్ ఏజెంట్లు,సిబ్బంది పాల్గొన్నారు.